క్లుప్తంగా

ఘనంగా రుద్రాభిషేకాలు



రుద్రాభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం

శ్రీకాకుళం కల్చరల్: పట్టణంలోని జగద్గురు పీఠంలో జరుగుతున్న మాస్టర్ సీవీవీ 38వ గురుజపూజా మహోత్సవంలో భాగంగా కార్తీక బహుళ త్రయోదశి సందర్భంగా ఆదివారం రుద్రాభిషేకాలు జరిగాయి. విశాఖకు చెందిన బి.ఆర్.కె.రాజు, బెంగళూరుకు చెందిన వి.వి.రామకృష్ణ శాస్త్రి ఆధ్వర్యంలో రుద్రాభిషేకం, ప్రేయరు, ప్రసంగం జరిగింది. అలాగే సామూహిక లలితా సహస్రనామ పారాయణ చేపట్టారు.

భక్తిశ్రద్ధలతో కోటి దీపోత్సవం



దీపాలు వెలగిస్తున్న భక్తులు

లావేరు: మండలంలోని బెజ్జిపురం గ్రామంలో గల ఉమారామలింగేశ్వర ఆలయం వద్ద కమిటీ, గ్రామస్తుల సహాయంతో ఆదివారం కోటి దీపోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్తీక దామోదర పూజలు చేపట్టారు. మధ్యాహ్నం అన్నసంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. అయ్యప్ప స్వామికి ప్రీతికరమైన అంబలం పూజ నిర్వహించారు. బెజ్జిపురం గ్రామానికి చెందిన వారితో పాటు పరిసర గ్రామాలకు చెందిన వేలాది మంది భక్తులు పూజలు చేశారు. అయ్యప్పస్వాములు, భవానీ భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.

రైతులకు అండగా ఉంటాం



నీటమునిగిన వరి పంటను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్, తదితరులు

ఎచ్చెర్ల, లావేరు: మిచాంగ్ తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ అన్నారు. లావేరు మండలంలోని బుడుమూరు గ్రామంలో తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో ఆదివారం పర్యటించారు. ఎమ్మెల్యే వెంట మండల జేసీఎస్ ఇన్‌చార్జి మీసాల శ్రీనివాసరావు, స్టేట్ అర్బన్ డవలప్‌మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కింతలి రమేష్‌బాబు, ఎంపీటీసీ ప్రతినిధి రవిబాబు, స్థానిక నాయకులు, రైతులు ఉన్నారు.

కాలభైరవస్వామి దీక్షలు ప్రారంభం



పూజలందుకున్న కాలభైరవస్వామి

శ్రీకాకుళం కల్చరల్: బలగ నాగావళి తీరంలోని బాల త్రిపుర కాలభైరవ పీఠం దేవాలయంలో ఆదివారం స్వర్ణాకర్షణ కాల భైరవ స్వామికి అభిషేకాలు జరిగాయి. పీఠం నిర్వాహకులు గణేష్ గురుజీ ఆధ్వర్యంలో పలువురు కాలభైరవ మాలధారణ చేశారు. స్వామివారికి విశేషపూజలు, హారతులు నిర్వహించారు. గోపూజా, నిత్య అన్నదాన కార్యక్రమం జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

భక్తితో శివపార్వతుల కల్యాణం



శివపార్వతులకు తలంబ్రాలు వేస్తున్న భక్తులు

శ్రీకాకుళం కల్చరల్: పట్టణంలోని హయాతీనగరంలో ఉన్న షిర్డీసాయి మందిరంలో కార్తీక ఆదివారం సందర్భంగా శివపార్వతుల కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. అర్చకులు లోకేష్ ఆధ్వర్యంలో శివపార్వతుల విగ్రహాలకు సంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ జరిగింది.

గ్రామాల్లో అక్షింతలు పంపిణీ చేస్తాం



ఎచ్చెర్ల క్యాంపస్: ముద్దాడలో అంక్షితల పంపిణీపై చర్చిస్తున్న విశ్వహిందూ పరిషత్ ప్రతినిధులు



లావేరు: మండల కేంద్రంలోని రాయాలయానికి అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను చూపిస్తున్న అర్చకుడు

ఎచ్చెర్ల క్యాంపస్: అయోధ్యలో రాముడికి పూజించిన అక్షింతలు ప్రతి ఇంటికీ అందజేయనున్నట్లు విశ్వహిందూ పరిషత్ ఎచ్చెర్ల మండల ప్రచండ అధ్యక్షుడు అన్నారావు, కార్యదర్శి భీమారావు ఆదివారం తెలిపారు. ముద్దాడ, కొంచాలకూర్మయ్యపేట గ్రామాల్లో పర్యటించి అక్షింతుల పంపిణీకి కమిటీలు ఏర్పాటు చేశారు. మండల కేంద్రానికి అక్షింతలు చేరినట్లు తెలిపారు.

లావేరులో..

లావేరు: మండల కేంద్రంలోని పెద్దవీధిలో గల రామాలయానికి అయోధ్య నుంచి పవిత్ర అక్షింతలు వచ్చాయి. అక్షింతలను బొడ్డపాడు వద్ద గల పాతదుర్గమ్మ గుడి నుంచి గ్రామంలోని మెయిన్ రోడ్డు మీదుగా శోభాయాత్ర నిర్వహించారు. లావేరు రామమందిరం వద్దకు వీటిని తీసుకువచ్చి భద్రపరిచారు. గ్రామానికి చెందిన శ్రీరామ భక్తులు, రామాలయం అర్చకులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ



రణస్థలం: సన్యాసప్పడు కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్



ఎచ్చెర్ల: లావేరు మండల కన్వీనర్ అప్పలరాజును పరామర్శిస్తున్న ఎమ్మెల్యే కిరణ్‌కుమార్

రణస్థలం: మండలంలోని రావాడ గ్రామంలో వైఎస్సార్‌సీపీ కార్యకర్త లంక సన్యాసప్పడు ఇటీవల మృతి చెందారు. ఆ కుటుంబానికి ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పరామర్శించిన వారిలో ఎచ్చెర్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్ గొర్లె శ్రీనివాసరావు, నాయకులు కిల్లారి సూర్యనారయణ, గొర్లె రవి, లెంక పాపారావు, రాము, రమణ, రెడ్డి అసిరినాయుడు తదితరులున్నారు.

ఎచ్చెర్ల, లావేరు: లావేరు మండలంలోని ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన లావేరు సచివాలయం-1 కన్వీనర్ తోట అప్పలరాజును ఆదివారం ఎచ్చెర్ల ఎమ్మెల్యే గొర్లె కిరణ్‌కుమార్ పరామర్శించారు. ఇటీవల ప్రమాదవశాత్తు గాయాలపాలైన లావేరు మండలం బుడుమూరు గ్రామానికి చెందిన మల్ల గోవిందమ్మను ఎమ్మెల్యే పరామర్శించారు. లావేరు మండల జేసీఎస్ కన్వీనర్ మీసాల శ్రీనివాసరావు, కింతలి రమేష్‌బాబు, బి.రవి, ఇనుపకుర్తి సతీష్ ఉన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఒకే వేదికపై పూర్వ విద్యార్థులు

శ్రీకాకుళం కల్చరల్: సారవకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1971-76 విద్యా సంవత్సరంలో ఆరు నుంచి పదో తరగతి వరకు చదువుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం నగరంలోని ఒక ప్రైవేటు హోటల్‌లో జరిగింది. విభిన్న వృత్తులలో స్థిరపడి విశ్రాంత జీవనం సాగిస్తున్న వీరు అర్థ శతాబ్దం క్రితం నాటి జీవనస్థితి గతులు, ఉపాధ్యాయులు నేర్పిన క్రమశిక్షణ, తాము సాధించిన విజయాలను గుర్తు చేసుకున్నారు. గ్రూపు ఫొటోను తీసుకుని మురిసిపోయారు. కార్యక్రమంలో లాలిశెట్టి గోవిందరావు, రౌతు అప్పన్న, డాక్టర్ మెండ ప్రవీణ్, చౌదరి రాధాకృష్ణ, బోయిన ఆనందంరావు, యాళ్ల రాజారావు, జుత్తు శిమ్మయ్య, జోగిమహంతి రాంబాబు, వరుదు విజయకుమార్, వరుదు నాగేశ్వరరావు, రొక్కం నారాయణరావు, రెడ్డి రఘునాథరావు తదితరులు పాల్గొన్నారు. ముందుగా తమ సహచరుడు యడ్ల అప్పన్న మృతికి సంతాపం తెలియజేశారు.

వెలమ సంఘ భవన నిర్మాణానికి శంకుస్థాపన



సంఘ భవన సముదాయాలకు శిలాఫలకం ఆవిష్కరిస్తున్న దృశ్యం

గార: జిల్లా వెలమ సంక్షేమ సంఘం భవన నిర్మాణానికి ఆదివారం శంకుస్థాపన జరిగింది. సంఘ కార్తీక వన భోజన మహోత్సవం అంపోలు జిల్లా జైలు సమీపంలోని సంఘానికి కేటాయించిన స్థలంలో జరిగింది. కోలాటం, భగవద్గీత, చిన్నారుల మధ్య ఆటల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో మంత్రి ధర్మాన ప్రసాదరావు, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్, ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్సీ వరదు కల్యాణి, గుండ అప్పలసూర్యనారాయణ, గుండ లక్ష్మీదేవి, బగ్గు రమణమూర్తి, కింజరాపు అమ్మన్నాయుడు, చక్క నారాయణరావు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో మేలు



కూరగాయల సాగుపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

రణస్థలం: ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో (ఏటీఎం మోడల్) కూరగాయల పంటలు సాగు చేస్తే అధిక దిగుబడితోపాటు రాబడి లభిస్తుందని ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ కంబపు కృష్ణ తెలిపారు. మండలంలోని పైడిపేట గ్రామంలో పైడి లక్ష్మి తన 15 సెంట్లలో ప్రకృతి వ్యవసాయ అధికారుల సూచనల మేరకు ఏటీఎం పద్ధతిలో చేస్తున్న కూరగాయల సాగును పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. యూనిట్ ఇన్‌చార్జి కొయ్యాన రాంబాబు, ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలు పాల్గొన్నారు.

పశు ఆరోగ్య కార్డుల పంపిణీ



వెలగాడలో పశు ఆరోగ్య కార్డులను పంపిణీ చేస్తున్న నాయకులు

జి.సిగడాం: మండలంలోని చంద్రయ్యపేట, వెలగాడ, చెట్టుపొదిలాం గ్రామాల్లో పశు ఆరోగ్య కార్డులను మండల పరిషత్ ప్రత్యేకాహ్వానితుడు మీసాల వెంకటరమణ, జెడ్పీటీసీ సభ్యుడు కాయల రమణ ఆదివారం పంపిణీ చేశారు. ఈ మూడు గ్రామాల్లో సుమారుగా 200 ఆరోగ్య కార్డులను అందించారు. సర్పంచ్‌లు భూపతి సురేష్‌కుమార్, బొల్లా జనార్దనరావు, ఎంపీటీసీ సభ్యురాలు పట్నాన శాంతి, పీఏసీఎస్ చైర్మన్ ఎర్నేన ప్రకాశరావు, జేసీఎస్ కన్వీనర్ డోల వెంకటరమణ, పంచాయతీ కార్యదర్శి చేబ్రోలు సురేష్, వెటర్నీ అసిస్టెంట్ అనకాపల్లి జనార్దనరావు, టంకాల సత్యనారాయణ పాల్గొన్నారు.

గ్యాస్ కనెక్షన్ల పంపిణీ



గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేస్తున్న శ్రీనివాసనాయుడు, తదితరులు

లావేరు: మండలంలోని మురపాక పంచాయతీలో పలు కుటుంబాలకు ఉజ్వల యోజన పథకం ద్వారా ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు మంజూరయ్యాయి. వీటిని లబ్ధిదారులకు మురపాక సచివాలయం కన్వీనర్ బాలి శ్రీనివాసనాయుడు, పెయ్యల లక్ష్మణరావు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆదివారం పంపిణీ చేశారు. పేద కుటుంబాలకు చెందిన వారికి కేంద్ర ప్రభుత్వం ఉచితంగా గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేయడం జరుగుతుందని, వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

శంకరుని సాహిత్య వైభవం గొప్పది



పాల్గొన్న ఆధ్యాత్మిక అభిమానులు



ప్రసంగిస్తున్న శ్రీనివాస బంగారయ్యశర్మ

శ్రీకాకుళం కల్చరల్: స్థానిక బాపూజీ కళామందిర్‌లో గుజరాతీపేట రాజరాజేశ్వరీ త్రిపుర సుందరీ దేవీ పీఠం, ఉపనిషన్మందిరం సంయుక్త నిర్వహణలో ఆదిగురువు శంకరాచార్య స్తోత్ర వైభవంపై వక్తలు ఆదివారం ప్రసంగించారు. ప్రముఖ ఆధ్యాత్మికవేత్త పశర్లపాటి శ్రీనివాస బంగారయ్య శర్మ ప్రసంగిస్తూ.. శంకరాచార్యుల సాహిత్య వైభవం ఎంతో గొప్పదన్నారు. శివ, కేశవ అభేదములని వివరించారు. వైరాగ్యం కావాలంటే భజగోవింద, వేదాంత అనుభూతి కోసం అద్వైతాన్ని చదవాలని అన్నారు. ఆదిశంకరులు తిరుపతిలో వేసిన ఆకర్షక యంత్రం వలనే అక్కడకు నిరంతరం భక్తులు వస్తున్నారని చెప్పారు. వేదికపైన మహిళలచే సామూహిక లలితా సహస్రనామ పారాయణ, శివస్తోత్రం పఠన జరిగింది. కార్యక్రమంలో మందిరం అధ్యక్షుడు గుమ్మా నగేష్, పీఠం నిర్వాకులు పెంట రామచంద్రశేఖరశర్మ, కార్తికేయ శర్మ, కోమలరావు, ఫులఖండం శ్రీనివాసరావు, ఎస్.నారాయణమూర్తి, భాస్కరభట్ల శ్రీరామశర్మ, పొట్నూరి వెంకటరావు ఉన్నారు.

600 మంది పేదలకు వస్త్రదానం



వస్త్రదానం చేస్తున్న కొన్న కుటుంబ సభ్యులు

గార: శాలిహుండం పంచాయతీ కొంక్యాణపేట గ్రామంలో కొన్న చిన్నారావు, చిన్నమ్మడుల జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు 600 మంది పేదలకు ఆదివారం వస్త్రదానం చేశారు. ఏటా మాదిరిగానే కుటుంబ సభ్యులందరూ గార సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. 2015 నుంచి వీరు సేవా కార్యక్రమాలను చేస్తున్నారు. ఈ సందర్భంగా కొన్న వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ ద్వారా రాష్ట్ర, జిల్లా క్రీడాకారులకు స్పోర్ట్స్ మీట్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మధుసూదనరావు, సత్యన్నారాయణ, కొంక్యాణ ఆదినారాయణ, మాజీ ఎంపీపీ గుండ భాస్కరరావు, పూడి తిరుపతిరావు, కొంక్యాణ వేణుగోపాలరావు, పూడి కమల, పూడి బాలాదిత్య పాల్గొన్నారు.

సమస్యలపై దృష్టి సారించాలి



సమావేశంలో సంఘు ప్రతినిధులు

శ్రీకాకుళం రూరల్: టైపిస్టుల సమస్యలపై అధికారులు దృష్టిసారించి పరిష్కరించాలని సంఘ జిల్లా అధ్యక్షులు పి.మణిప్రభ కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టైపిస్టు, స్టెనోగ్రాఫర్ల సంఘం త్రైమాసిక సమావేశం ఆదివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వం జీవో నంబర్-69 విడుదల చేసి టైపిస్టుల సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేస్తుందన్నారు. జిల్లా నుంచి ఏపీ రాష్ట్ర టైపిస్టులు, స్టెనోగ్రాఫర్ల సంఘ సభ్యులుగా ఎన్నికైన జిల్లాకు చెందిన బి.గోపాలకృష్ణ సభ్యులంతా అభినందించారు. సంఘ ప్రధాన కార్యదర్శి లాడే వెంకట్రామన్ ఉన్నారు.

పిక్నిక్ సందడి



ఎచ్చెర్ల క్యాంపస్: పిక్నిక్‌లో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు, గ్రామస్తులు

ఎచ్చెర్ల క్యాంపస్: కార్తీక మాసం చివరి ఆదివారం పిక్నిక్ సందడి కనిపించింది. కొత్తపేట గ్రామంలో వైఎస్సార్‌సీపీ నాయకులు పిక్నిక్ ఏర్పాటు చేసి గ్రామస్తులను ఆహ్వానించి వనభోజనాలు పెట్టారు. ఈ ముఖ్య అతిథిగా ఎంపీపీ మొదలవలస చిరంజీవి హాజరయ్యారు. సర్పంచ్ బొడ్డేపల్లి గజలక్ష్మి, ఎంపీటీసీ గురుగుబెల్లి నర్సింగరావు, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడులు బోడ్డేపల్లి సుధాకర్ పాల్గొన్నారు. బడివానిపేట, డి.మత్స్యలేశం, పాతదిబ్బలపాలెం గ్రామాల బీచ్‌ల్లో పిక్నిక్‌ల సందడి నెలకొంది.

భక్తిశ్రద్ధలతో సహస్ర తులసీదళార్చన



సహస్ర తులసీదళార్చన పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్లలోని వెంకటేశ్వర ఆలయంలో ఆదివారం సహస్ర తులసీదళార్చన పూజలు నిర్వహించారు. అర్చకులు సంతోష్‌కుమార్ బృందం ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం అన్నసమరాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పద్మావతి శ్రీనివాస సేవా సమితి ఆధ్వర్యంలో ఈ ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.

వైభవంగా అంబలం పూజ



అంబలం పూజలో పాల్గొన్న అయ్యప్ప భక్తులు

జి.సిగడాం: మండలంలోని పెంట గ్రామంలో అయ్యప్ప అంబలం పూజ ఆదివారం వైభవంగా నిర్వహించారు. సీతంపేట, మెట్టవలస, పాలఖండ్యాం, సంతవురిటి, ఆనందపురం, నిద్దాం, నాగులవలస, మద్రివలస, టి.డి.వలస, జి.సిగడాం, పాగిరితోపాటు మరో 10 సన్నిధానాలకు చెందిన అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతో విజ్ఞానం



ఎచ్చెర్ల క్యాంపస్: చదవడం-మాకిష్టంలో పాల్గొన్న విద్యార్థులు

ఎచ్చెర్ల క్యాంపస్: ధర్మవరం గ్రంథాలయంలో చదవడం-మాకిష్టం కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. పద్యాలు, నీతి కథలు చదవడం పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలకు లైబ్రేరియన్ మలిపెద్ది చంద్రశేఖర్‌రావు బహుమతులు అందజేశారు. గ్రంథాలయ సహాయకులు సత్యనారాయణ పాల్గొన్నారు.

లావేరులో..

లావేరు: గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని లావేరు గ్రంథాలయాధికారి ఎం.శ్రీనివాసరావు అన్నారు. గ్రంథాలయంలో చదవడం మాకిష్టం కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. విద్యార్థులకు గ్లోబ్ ద్వారా ప్రపంచ దేశాలు గురించి తెలియజేశారు. గ్రంథాలయంలో అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉంటాయన్నారు. గ్రంథాలయ సహాయకుడు ఎ.గడ్డెయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

కుశాలపురంలో వైద్య శిబిరం



వృద్ధురాలికి కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యుడు దినేష్‌కుమార్

ఎచ్చెర్ల క్యాంపస్: ఎచ్చెర్ల మండలం కుశాలపురం గ్రామంలో అక్షయ సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం వైద్య శిబిరం నిర్వహించారు. గ్యాస్ట్రో ఎంట్రాలజిస్ట్ ఆర్.ప్రశాంత్, నేత్రవైద్య నిపుణులు వి.దినేష్‌కుమార్ పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. గ్రామ పెద్దలు, సేవా సమితి ప్రతినిధులు సహకరించారు.

జనసేన సమావేశానికి నాదెండ్ల

అరసవల్లి: శ్రీకాకుళంలో ఆదివారం నిర్వహించిన జనసేన కార్యకర్తల సమావేశానికి ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) చైర్మన్ నాదెండ్ల మనోహర్ హాజరయ్యారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల్లో కీలకంగా పనిచేసి వివిధ కారణాలతో మృతి చెందిన జనసైనికుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.5 లక్షల చెక్కులను ఆయన పార్టీ తరఫున అందజేశారు.